
# రంగుటద్దాలు

ఎమ్.ఎస్.శ్రీ



"ఛీ! ఛీ! ఛీ! ఈ నికృష్టపు బతుకు, ఈ దిక్కుమాలిన బతుకు, యీ పింజారీ బతుకు— బతికే కంటే, పీక తెగ్గోసుకుని చావటం నయం!" అని, స్వగతంలా లెక్క పెట్టినట్టు లక్షోసారి అనుకొని, పళ్ళు నూరుకున్నాడు, లెక్కల మాష్టారు చిదంబరం.

ఇలా అరిగిపోయిన గ్రామఫోను రికార్డులోంచి అవే మాటలు— అదేపనిగా వచ్చినట్టు, చిదంబరం నోటినుంచి పై మాటలు, ప్రతిరోజూ, ప్రతిపూటా, ప్రతి క్షణం, వస్తుంటాయి.

అయితే వెంటనే, "పేదవాడి కోపం" సామెత, గుర్తు చేసుకొని, గాలిపోయిన బెలూన్‌లా మెత్తబడి పోతాడు.

ఈ దరిద్రగొట్టు దేశాన్ని సృష్టించినందుకు కనబడని దేవుణ్ణో, యింత నికృష్టపులోకంలోకి తనను వదలి వెళ్ళిన తల్లిదండ్రుల్నీ, ఇంకేపని చేతకాక, సెకండ్రీ గ్రేడ్ టీచరు ట్రయినింగు అయ్యా, బతుకుతున్న తన అసహాయతను వరుసగా తిట్టుకుంటాడు, చిదంబరం.

"వెధవది ముష్టి మూడు రూపాయలు చేయని అద్దం పక్కింట్లో ముష్టెత్తుకోవాలి!" అనుకుంటూ— తాతలనాటి వైభవాన్ని చాటే మూడు కోణాల్లోకి పగిలిన అద్దపు ముక్కని, ముప్పై కోణాల్లోకి తిప్పుతున్నాడు. అందులో కనబడని తన ప్రతిరూపం కోసం వెతుకున్నాడు.

ఎన్నాళ్ళుగానో తీరని కోరిక, యిన్నాళ్ళకి యిప్పుడు తీర్చుకుందామని— ఓ డ్రై క్లీనింగ్ షాపుయజమానిని, ఓ ఫోటో స్టుడియో ఓనర్ని ఓ వాచ్ రిపేరు చేసే మెకానిక్‌ని పట్టుకొని వాళ్ల పిల్లలకి యిళ్ళకెళ్ళి ట్యూషన్లు చెప్పి వాళ్ల ప్రాపకం సంపాదించి, ఎట్లాగయితేనేం యిన్నాళ్ళికి తను వో టెర్లిన్ పాంటూ, షర్టూ, వో నెక్ టై, చలవ కళ్లజోడు ఎంబాసిడర్ బూట్లూ,సికోవాచీసంపాదించుకున్నాడు. ఇవన్నీ ముస్తాబు కాబోయేసరికి గాని గుర్తు రాలేదు తను మొహం చూసుకునే అద్దంకూడా ముష్టి ఎత్తుకోవాలని.

"అబ్బబ్బ! ఈ లక్ష్మి వెళ్ళి అక్కడ ఏమేవో కబుర్లు చెబుతూ కూర్చుందో! లేకపోతే కాస్త అద్దంముక్క అడుక్కురావటానికి, యింతసేపా!?" అనుకున్నాడు.


చేతిలోవున్న అద్దంముక్కలో వో కన్ను— అదీ చలవ కళ్ళద్దాల చాటున, క్రీనీడలాడుతూ కనిపిస్తున్నది. అద్దం యింకాస్త పైకి తీసికెళ్ళితే, నూనెలేకనీళ్ళు దట్టించి పట్టించడంవల్ల, అంతవరకు అణగి మణగి పడివున్న తలనీలాలు — ప డు చు జం ం ట

కోర్కెల్లా పైపైకి, ఎగసొగసి పడు తున్నాయి

"ఇక ఈ దసరావేషం, కంటినిండా చూసుకోడానికి అద్దాల కూల్‌డ్రింక్ షాపుకు

• గీత నవ్వితే
ఆ చిరునవ్వులే సిగ పువ్వులు
గళం విప్పితే
అవి వెన్నెల్లో తడిసిన సిరిమల్లెలు






# రంగుటద్దాలు

వెళ్ళి వో పది నిముషాలు కూర్చోవాలి! అక్కడ తన ఒక్క ప్రతిరూపానికి ఎన్ని ప్రతిరూపాలో అందులో యిలాంటి అప్ టు డేట్ జెంటిల్‌మెన్ డ్రెస్సులో! ఛీ! ఛీ! ఛీ! ఈ నికృష్టపు బ్రతుకు, యీ దిక్కుమాలిన బతుకు, యీ పింజారీ బతుకు!" — అనుకుంటుండగా "ఎవ రండీ!!! ఎవరికోసం!!??"—అన్న గొంతు విని, ఆశ్చర్యంగా వెనక్కు తిరిగిన చిదం బరం, తనను నమ్మలేనంత ఆశ్చర్యంగా చూస్తున్న భార్య లక్ష్మిని చూసి— "ఏమిటి లక్ష్మి! నేను! నన్ను గుర్తుపట్టలా!" అన్నాడు నవ్వుతూ

లక్ష్మి ఆశ్చర్యంలోంచి తేరుకోకముందే, ఆమె చేతుల్లోవున్న పెద్ద అద్దంలో చూసు కొన్న చిదంబరం, తన ప్రతిరూపాన్ని తనే నమ్మలేకపోయాడు

"అద్దం అబద్ధం చెప్పదంటారు! ఈ ప్రతిరూపంలో నా ప్రక్కన సగం కని పిస్తున్న లక్ష్మేమిటి అంత ఘోరంగా, ఎంతో ముసలిదానిలా, నకంటే ఎంతో పెద్దదిగా, నలభై నెంబరు నేత చీరెలో, వెలసిపోయిన జాకెట్టుతో, మెడలో నల పూసలతాడుతో, తైల సంస్కారం లేని కొప్పుతో పుల్లల్లావున్న చేతులకు రెండు మట్టి గాజులతో అబ్బ! ఎంత దీనంగా ఉంది ఈ దుస్తుల్లో వున్న నాకు ఈవిడ భార్యంటే! ఎవరైనా నమ్ముతారా!" అని భార్యవైపు చూడలేక, అద్దం చాటు చేసుకున్నాడు చిదంబరం

"ఇదిగో లక్ష్మి! ఓసారి బజారెళ్ళి వస్తాను! నీకేమైనా తెమ్మంటావా?"— అడిగాడు చిదంబరం, అద్దంలోకి చూసుకుంటూ

"మీరటు ఓవర్ బ్రిడ్జివైపు వెళితే, ఓ పావలా పచ్చిమిరప కాయలు తెండి! ఈ పూటకు పచ్చడి నూరుకుందాం!" అంది అక్కడే వున్న ఓ పాత సంచి అందిస్తూ భార్య లక్ష్మి

ఆ సంచి చిదంబరం రోజూ వాడేదే! కాని, ఆ పూట ఎందుకో ఆ సంచి చేతిలోకి తీసుకోగనే, చేతుల మీదకి గండు చీమలు పాకినట్టు చేతులు జలదరించి పోయాయి చిదంబరానికి

"ఛీ! ఛీ! ఇదీ సంచా! ఏదీ, దీనికి బొందు ఒక్కటీలేదే! ఈ అతుకులేమిటి అసహ్యంగా, యీ పీలికలేమిటి! ఈ దారా లేమిటి, యీ చిల్లులేమిటి? అందులో పావలా పచ్చిమిరపకాయలు కొనటానికి ఈ సంచితో వోవర్ బ్రిడ్జి దాటి మార్కెట్టుకా! నెవర్, నెవర్ — నెవర్ మై వోల్డ్ లేడీ!" అనుకున్నాడు నాటక ఫక్కీలో

"పోనీ దీన్ని మెల్లిగా జేబురుమాలు సైజులోమడచిజేబులో పెట్టుకుంటే—నైస్ అయిడియా!" అనుకున్నాడు సరిపెట్టు కుంటూ

"ఏమిటో వెధవ బతుకు! ఎక్కడి కక్కడ ఏరోజు కారోజ, ఏపూట కపూట, ఏ క్షణానికా క్షణం, యిలా సరిపెట్టు కోడంతోనే సరిపోతూంది"

"ఈ డ్రెస్సులో — యీ వీధిలోంచి — పైగా యిటువంటి యింట్లోంచి నేను బయటికి వస్తుండగా ఎవరైనా చూస్తే, పరువేమైనా వుంటుందా?" అనుకున్నాడు, సుతారంగా అంతవరకూ చేతుల్లో లిప్పిన చలవ కళ్ళజోడు కళ్ళమీద సర్దుకుంటూ

చలవ కళ్ళజోడు లోంచి చూస్తుంటే చిదంబరానికి ఆ పాత యిళ్ళు, ఆ మట్టి గోడలు, ఆ ఎండిపోయిన చెట్లు, ఏదో కొత్తగా, గమ్మత్తుగా ఆకుపచ్చరంగు పులిమినట్టు కనిపిస్తున్నయ్

"తెలిసినవాడెవడైనా కనబడి, అనవుతం దుస్తుల్ని ముందు గుర్తు పట్టలేక, తరు వాత గుర్తుపట్టి పలకరిస్తే బాగుండు! ఛీఛీ! అవసరానికి తెలిసిన వెధవ ఒక్కడూ కనబడిచావడు!" అనుకున్నాడు

తనవైపు అందరూ చూస్తున్నట్టు, తను ఎంతో గొప్పవాడై పోయినట్టు, తనను అందరూ గుర్తించటానికి ప్రయత్నిస్తు న్నట్టు, వాళ్ళెవరూ తన సాయికి యీ జన్మలోకి ఎదగలేనట్టు— ఊహించుకొని, వో సంతృప్తి, వో అవ్యక్తానందం పొందు తున్నాడు— చిదంబరం

ఇంతలో "వో! మేష్టారూ! మీరా! ఎవరో అనుకున్నా!" అన్న గొంతు విని, క్షణికంగా ఆనందపడ్డా, తనను తన వృత్తిని, అంత పబ్లిక్‌గా యనౌన్సు చేసిన ప్రాష్టుడెవడ్రా— అని ఉలిక్కిపడి వెనక్కు తిరిగాడు— చిదంబరం

అంతే, మరుక్షణంలో— కోపంతో ముడిపడ్డ కనుబొమలు విడివడ్డాయి, బిగుసుకున్న పెదిమల విప్పారాయి, నిప్పులు రాల్చిన కళ్ళ నీళ్ళు చిలికినట్టు చల్లబడ్డాయి.

"ఎవరికోసమండి! మీరు...!?"— అన్నాడు చిదంబరం—పోలీస్ యూనిఫారంలో వున్న యువకుణ్ణి గుర్తుపట్టలేక

"నేను మాష్టారూ! రాంబాబుని! నాలుగేళ్ళు మీ దగ్గర రామలింగేశ్వరపేటలో చదువుకున్నాను. మొన్నీమధ్యే అనంతపూర్‌లో ట్రయినింగ్ అయి యిక్కడ డ్యూటీలో చేరాను! రండి కూల్ డ్రింక్స్ తాగుదాం!" అన్నాడు, తను దారిచూపుతూ.

చిదంబరానికి, తంతే గారెల బుట్టలో పడ్డటనిపించింది. "పోనీలే! ఈ వంకతోనన్నా వో పావుగంట ఆ అద్దాల కూల్ డ్రింక్ షాపులో కూర్చునే ఛాన్సు తగిలింది! పైగా నా స్టూడెంట్స్‌కి నేనంటే ఎంత అభిమానమో!" అని సంబరపడుతూ ఆ పోలీసు వెంట నడిచాడు, చిదంబరం.

అయితే చిదంబరం సంతోషం క్షణికమని తేలిపోయింది.

ఇప్పుడు జనమంతా నిజంగానే చిదంబరాన్ని చిదంబరం ప్రక్కనేవున్న పోలీసుని గుచ్చి గుచ్చి చూస్తున్నారు. "ఖర్మకాలి నన్ను దొంగగా అరెస్టు చేశారని అనుకుంటున్నారా ఏమిటి — వీళ్ళంతా", అన్న— ఆలోచన వచ్చేసరికి, చిదంబరం మేష్టారుకి నిజంగానే చెమటలు పోశాయి.

"ఆ! రండి! మేష్టారు కూర్చోండి! బాదంఖీర్ చెబుతున్నా!" అంటూ, రెండు బాదంఖీర్ ఆర్డరిచ్చాడు పోలీస్ రాంబాబు.

"బాదంఖీర్ — గ్లాసు రెండు రూపాయలు, రెండు గ్లాసులు నాలుగు రూపాయలు! ఈ నాలుగు రూపాయలే వుంటే— మా లక్ష్మికి వో జాకెట్టు కొనొచ్చు యీ నాలుగుతో వో బనీనో వో టవలో— 'కనీసం పడుకోడానికి వో యీతాకుల చాపో కొనొచ్చు పాపం పసిపిల్ల శైలజ కొత్త పుస్తకాలు కొనిపెట్టమని రోజూ ఏడుస్తోంది!

ఈ నాలుగు రూపాయలతో దానికి కనీసం దాని యింగ్లీషు, తెలుగు వాచకాలు కొనిపెట్టవచ్చు!" అంటూ లెక్కలు వేశాడు చిదంబరం మేష్టారు.

"ఏం మాష్టారు! ఎక్కడికి ఎండలో బయలుదేరారు?" అడిగాడు పోలీసు రాంబాబు, అప్పుడే ముగించిన, బాదంఖీర్ గ్లాసు బల్లమీద పెట్టి — బేరర్‌కి నాలుగు రూపాయలు యిచ్చేసి.

"ఆ! నేను... అలా వోవర్‌బ్రిడ్జి దాటి మార్కెట్‌కి వెళ్ళేపని వుంది! వస్తా!" అంటూ లేచాడు చిదంబరం.

"మార్కెట్ దగ్గరికా! నేనూ అక్కడికే! ఇవ్వాళ మా అబ్బాయి పుట్టినరోజు పండుగ! ఏదో కూరగాయలు తెమ్మని మా ఆవిడ వో పెద్ద లిస్టిచ్చింది! రండి, రిక్షాలో పోదాం!" అంటూ రిక్షా పిలిచి, బేరమాడకుండానే, ఎక్కి కూర్చున్నాడు, పోలీసు రాంబాబు.

మారు మాట్లాడకుండా రిక్షా ఎక్కక తప్పిందికాదు చిదంబరానికి.

పోలీసుతోపాటు రిక్షా ఎక్కి కూర్చుంటే జనమంతా చూస్తున్నారు. తన ముఖం గుర్తుపట్టకుండా కళ్ళజోడు సర్దుకున్నాడు చిదంబరం. అందరూ తనకు కనబడుతున్నారు, కానీ తను ఎవరికీ కనబడకూడదు అనుకున్నాడు.

రిక్షా బ్రిడ్జి ఎక్కబోతున్నట్టుంది. రిక్షా వేగం తగ్గిందే. ఇంతలో రిక్షావాడు "ఏయ్! ఎవరది పిల్లా! నీకే చెప్పేది — ఏంది రిక్షా ఎనక తోకమల్లే, అట్టా ఏలాడుతావ్!" అంటూ అరిచాడు వెనక్కు తిరిగి.

అప్రయత్నంగా రిక్షా కిటికీలోంచి తల బయటకు పెట్టిన చిదంబరం, రిక్షా వెనక చక్రాల దగ్గరగా వుండే పొడుగాటి యినుప రాడ్ మీద కూర్చొని వున్న కూతురు శైలజనుచూసి, గతుక్కు మన్నాడు.

శైలజ తండ్రిని, ఆ దుస్తుల్లో చూసి ముందు గుర్తించలేక పోయినా, తరువాత గుర్తించింది. "అయితే నాన్న యీ పోలీసు ప్రక్కన ఎందుకున్నాడు! నాన్నను పోలీసు పట్టుకెళుతున్నాడా! పోలీసు నాన్నను పట్టుకెళుతున్నాడంటే, నాన్న ఏం నేరం చేశాడో!" అన్న ఆలోచన వచ్చింది ఆ లేతమనసుకు.

తనను చూసి భయపడి పారిపోవలసిన పసిపిల్ల యింకా రిక్షావెనక రాడ్ మీద కూర్చొని భయం భయంగా చూస్తుండటం ఆశ్చర్యం కలిగించగా.

"ఏయ్! అమ్మాయ్! దిగు! ఊ!" అంటూ ఒక్క గదుము గదిమాడు, పోలీసు రాంబాబు.

శైలజ భయపడి రిక్షా వెనక రాడ్ మీద నుంచి దిగిపోయింది. కాని ఎందుకో

పూలసజ్జనుండి నేలరాలిన పారిజాతం "సీత" జీవితం



మా ఇద్దరి కథ

నిర్మాతలు
కె. రంజిత్‌కుమార్, కె. గోపాలకృష్ణ
దర్శకత్వం: నందమూరి రమేష్


రిక్షా వెనకే పరుగెత్తుతున్నట్టు అనుమానంగా, భయంగా ఆశ్చర్యంగా పడుస్తున్నది.

పాత గౌను, తైల సంస్కారం లేని ఒంటిజడ. చేతిలో పగిలిన పలక, చినిగిన తుంపులైన పాత ఎక్కాల పుస్తకం, చిక్కరు కూడా లేదు — అలాంటి పిల్ల తన కూతురని చెబితే తన పరువేమన్నా వుంటుందా? తను యిలాంటి టిప్‌టాప్ డ్రెస్సులో వుండబట్టే యిగా పాత విద్యార్థి తనకు వో కూల్ డ్రింక్

# రంగుటద్దాలు

కృతిమ మర్యాదలు, భేషజాలు తెలియదు! మరి నేను, కన్నతండ్రినయి వుండి పసి పిల్లను ఎండలో నడిపిస్తూ అది నన్ను గుర్తుపట్టినా, నేను గుర్తు పట్టనట్టు నటిస్తున్నాను! ఛీ! ఛీ!'' అనుకున్నాడు. చిదంబరం.

ఇంతలో రిక్షా బ్రిడ్జి ఎక్కి, మార్కెట్టు వైపుకి విమానంలా దూసుకుంటూ దిగుతోంది. రిక్షావాడు కాస్త కుర్రవాడేమో—




యిప్పించాడు. అలా కాక తను తన మామూలు దుస్తుల్లో – లాల్చి, పంచె, పాత కిర్రుచెప్పులతో ఉండి వుంటే, కనీసం పలకరించి వుండేవాడు కాదు

"ఇప్పుడే చిన్న పిల్ల మా అమ్మాయే అంటూ చెబితే, ఎంత అసహ్యంగా వుంటుంది'' – అనుకొని, తల వెనక్కు తిప్పిచూచాడు చిదంబరం.

ఇంకా శైలజ, రిక్షావెంట వస్తూనే వుంది.

"నన్ను పోలీసు పట్టుకెళుతున్నాడని భయపడి తను ఏం చేయలేక అసహాయంగా నా రిక్షావెంటే వస్తూంది! దానికి ఏ

వో చేత్తో సుతారంగా హేండిల్‌బార్‌ని పట్టుకొని, మరో చేత్తో ఎర్ర రుమాలుతో చెమట తుడుచుకుంటున్నాడు. అంతలో ప్రక్క సందులోంచి జుమ్మంటూ భూతంలా వో బెంజీలారీ బ్రిడ్జి ఎక్కటానికి అకస్మాత్తుగా వచ్చింది. కంగారుగా రిక్షా హేండిల్ ప్రక్కకు తిప్పబోయిన రిక్షావాడు, రిక్షాను వో సైడుకు లాగాడు. రిక్షా వెనక చక్రం బలంగా ఫుట్‌పాత్‌కు వరసుకుంది. ఫలితంగా బండి గాలిలోకి లేచింది. విసరివేసినట్టు రిక్షా పొల్లిగింతలు పెడుతూ రోడ్డు మీద పడిపోయింది.

రిక్షాలో వున్న చిదంబరం, పోలీసు ...ంబాబు, దొర్లించినట్టు రోడ్డుమీద స్పృహ కోల్పోయి పడిపోయారు. ట్రాఫిక్ బంద్ అయిపోయింది. జనం గుంపుగా మూగారు. రిక్షావాడు పరారయ్యాడు

"ఎవరో పాపం! అదృష్టవంతులే! పెద్ద దెబ్బలేం తగల్లేదు! ఈయనంటే పోలీసు! మరి యీయనెవరో, ఏ వూరో!'' ఒకతనన్నాడు

"ఎవరో తరువాత! అదే తెలుస్తుంది దెబ్బలేం తగల్లేదు ఏదో షాక్‌వల్ల స్పృహ పోయి వుంటుంది వో సోడానీళ్ళు ముఖాన చిలకండి'' అన్నాడు మరొకతను

అంటే ప్రథమ చికిత్స ప్రారంభమయ్యింది. మొదట పోలీసు కళ్ళు తెరిచాడు. తరువాత చిదంబరం.

గుంపులో జనం ఆత్రంగా అడిగారు చిదంబరాన్ని "ఏ వూరండి మీది! దెబ్బలేమన్నా తగిలాయా! ఈ పోలీసేమిటి?'' అంటూ ...

చిదంబరం కంగారుగా ఏదో చెప్పటానికి నోరు విప్పే ప్రయత్నం చేశాడు. కాని నోరు పెగలటంలేదు

ఇంతలో గుంపుని నెట్టుకొని వో పాప వచ్చి—"ఈయన మా నాన్నేనండి! మా యిల్లు రామలింగేశ్వర పేటలో!'' 'అంటూ ఏడుస్తూ చెబుతోంది.

ఇంతలో ఎవరో మరో రిక్షా పిలిచారు. "అబ్బాయ్! ఈయనది రామలింగేశ్వర పేటట. ఈ అమ్మాయి ఇల్లు చూపెడుతుంది జాగర్తగా ఇల్లు చేర్చు'' అన్నారు. చిదంబరానికి మాటలన్నీ వినిపిస్తున్నాయ్ ఇద్దరు పట్టి చిదంబరాన్ని రిక్షాలో కూర్చోబెట్టారు.

చిదంబరం అంతవరకు తను పెట్టుకున్న చలువ కళ్ళజోడు అద్దాలు పగిలినట్టు గుర్తించాడు

ఇప్పుడతనికి అంతా మామూలుగా కనిపిస్తున్నది. అతని తల అతని కూతురు శైలజ వడిలో వుంది.

త్వరలో
జీవన పోరాటంలో
ఆశల ఆరాటం!